# India Russia consultations on UNSC issues

January 31, 2022

## యూఎస్ఎస్సీ అంశాలపై భారత్-రష్యా సంప్రదింపులు

జనవరి 31, 2022

1. ఐక్యరాజ్యసమితి (యూఎన్) సంబంధిత అంశాలపై 2022 జనవరి 31న న్యూఢిల్లీలో భారత్ మరియు రష్యా మధ్య ద్వైపాక్షిక సంప్రదింపులు జరిగాయి. భారతీయ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ)లోని సెక్రటరీ (పశ్చిమ) శ్రీమతి రీనత్ సంధు నేతృత్వం వహించగా, రష్యా ప్రతినిధి బృందానికి రష్యన్ ఫెడరేషన్ విదేశీ వ్యవహారాల డిప్యూటీ మంత్రి (డీఎఫ్ఎం) గౌరవనీయ అంబాసిడర్ సెర్గీ వాసిలియేవిచ్ వెర్షినిన్ సారథ్యం వహించారు.

2. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ)కి సంబంధించి 2022 ఫిబ్రవరిలో అధ్యక్ష బాధ్యతలు చేపడుతున్న రష్యాకు సెక్రటరీ (పశ్చిమ) అభినందనలు తెలిపారు. యూఎన్ భద్రతా మండలి ఎజెండా అలాగే సంబంధిత పరిణామాలకు చెందిన అంశాలపై ఇరు పక్షాలు విస్తృత స్థాయిలో చర్చలు జరిపాయి. బహుళపక్ష వేదికల్లో పరస్పర ప్రయోజనం కలిగిన అంశాలపై సహకారాన్ని మరింత విస్తృతం చేసుకోవడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి. యూఎన్ జనరల్ అసెంబ్లీ 76వ సెషన్ సందర్భంగా తన ప్రాధాన్యతల గురించి భారత్‌కు రష్యా ప్రతినిధి బృందం వివరించింది. ప్రస్తుత ఉమ్మడి సవాళ్ల నేపథ్యంలో, తమ మధ్య దీర్ఘకాలికంగా నెలకొన్న ప్రత్యేక మరియు విశేషమైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించే విషయంలో మరింత సన్నిహితంగా కలిసి పనిచేసేందుకు ఇరు పక్షాలు సమ్మతించాయి.

3. ఈ పర్యటన సందర్భంగా రష్యా డీఎఫ్ఎం, విదేశాంగ కార్యదర్శి శ్రీ హర్ష వర్ధన్ శ్రింగ్లాను కూడా కలుసుకున్నారు. యూఎన్ భద్రతా మండలిలో రష్యా చేపట్టబోయే అధ్యక్ష బాధ్యతల సందర్భంగా తమ ప్రాధాన్యతల గురించి ఆయనకు వివరించారు.

**న్యూఢిల్లీ**

**జనవరి 31, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.